COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 24 మార్చి, 2022.

# విద్యార్థుల అక్రమ అరెస్టులకు ఖండన

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్టులు చేసి వివిధ పోలీసు స్టేషన్‌లలో పెట్టడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి బకాయిలు విడుదల చేయాలని,ఎయిడెడ్ విద్యా సంస్థలను కొనసాగించాలని, సంక్షేమ హాస్టళ్ళకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, మండలానికొక జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ విద్యార్థులు ఈ రోజు ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడకు రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ జిల్లాల్లో విద్యార్థులను అడ్డుకున్నారు. అడ్డంకులను అధిగమించి విజయవాడ చేరుకున్న విద్యార్థినులపై జులుం ప్రదర్శించడం గర్హనీయం. అరెస్టయినవారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.ప్రసన్నకుమార్, ఎ.అశోక్‌లతో పాటు మరో 200 మంది ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలని, అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి